www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 39 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2, శనివారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 39 | Rangareddy | Editor : Yela Purushotham | 2,Saturday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# శంషాబాద్ వద్ద నెత్తురోడిన ఔటర్ రింగ్ రోడ్డు

**దైవదర్శనానికి వెళ్లి వస్తూ తిరిగిరాని లోకాలకు**
**తొండుపల్లి వద్ద ఔటర్ పై ఆగిఉన్న లారీని ఢీకొట్టిన కారు**
**ఆరుగురు మృతి,మరొకరి పరిస్థితి విషమం**
**మృతుల్లో ముగ్గురు చిన్నారులు**
**ఒకే కుటుంబానికి చెందిన మృతులు సిరిసిల్ల వాసులుగా గుర్తింపు**
**యాదగిరి గుట్ట దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం**
**కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లనే ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్న పోలీసులు**
**లారీ డ్రైవర్ శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు**
**ఘటనా స్థలాన్ని సందర్శించిన చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతం,ట్రాఫిక్ డీసీపీ రాహుల్**







రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి) : కుటుంబ సభ్యులంతా కలిసి దైవదర్శనానికి అని అంతా కారులో యాదగిరిగుట్టకు బయలుదేరారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని సంతోషంగా ఇంటికి బయలుదేరారు. కానీ ఇంతలోనే వారి సంతోషం ఆవిరి అయిపోయింది. శంషాబాద్ సమీపం లోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోగా... మరో మహిళ ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉండడం అందరినీ కలచివేసింది. శంషాబాద్ సమీపం లోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 16 వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతులంతా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల వాసులుగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతం తో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ సంజీవ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ తదితర పోలీసు అధికారులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. శంషాబాద్ జోన్ ఇన్చార్జి డీసీపీ లోకేష్ గౌతమ్ కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం గత కొంతకాలంగా హైదరాబాదులోని సనత్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే దైవ దర్శనం నిమిత్తం శుక్రవారం ఉదయం బొల్లి శివకుమార్ (37) బొల్లి లాస్య,బొల్లి రిషిత, కోడెం శ్రీనివాస్ (40), కృష్ణచంద్ర, కోడెం మాధవ్, బొల్లి శ్వేత మొత్తం ఏడుగురు కలిసి మారుతి వ్యాగనార్ (టీఎస్ 23, ఎఫ్ 2298) కారులో సనత్ నగర్ నుండి యాదగిరిగుట్టకు బయలుదేరారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు అంతా కలిసి స్వామివారి దర్శనం చేసుకొని ఎంతో సరదాగా గడిపారు. ఈ మేరకు యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో కుటుంబ సభ్యులంతా కలిసి సెల్ఫీ ఫోటోలు దిగారు. దైవదర్శనం పూర్తి కాగానే కారులో ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ఇంటి ముఖం పట్టారు. అయితే వీరు ప్రయాణిస్తున్న కారు శంషాబాద్ సమీపం లోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 16 వద్ద కు రాగానే కారు అదుపుతప్పి ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న ఓ లారీ(ఏపీ39,యూవీ 0909) ని వెనక నుండి ఢీ కొట్టింది. కారు బలంగా లారీని ఢీ కొట్టి వెనక నుండి కిందకు దూసుకెల్లడంతో కారులో ఉన్న ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శ్వేత (35) అనే మహిళ పరిస్థితి తీవ్ర విషమంగా ఉండడంతో పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ఔటర్ రింగ్ రోడ్డు నెత్తురోడింది. ప్రమాదంలో మృతి చెందిన ఆరుగురిలో ముగ్గురు చిన్నారులు కావడంతో ఈ దృశ్యం అందరినీ కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే శంషాబాద్ జోన్ ఇన్చార్జ్ డీసీపీ యోగేష్ గౌతమ్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ సంజీవ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ తదితర పోలీసు అధికారులు సిబ్బంది ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం దాటికి కారు లారీ కిందకి దూసుకుపోవడంతో మృతదేహాలను వెలికి తీయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు. క్రేన్ సాయంతో కారును బయటకు లాగి అతి కష్టం మీద మృతదేహాలను వెలికి తీశారు. ఈ మేరకు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ శ్రీనివాస్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం, అందులో ముగ్గురు చిన్నారులు ఉండడం అందరినీ కంటతడి పెట్టించింది. ప్రమాదం నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డుపై కొద్దిసేపు ట్రాఫిక్ జాం ఏర్పడింది.








# శ్రీ చైతన్య విద్యాసంస్థల ఘన విజయం రాష్ట్రస్థాయిలో మెరిసిన విద్యార్థులు



వనస్థలిపురం, 1 మే (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరోసారి తమ ప్రతిభను చాటాయి. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ విజయదుందుభి మ్రోగించాయి. ఈ ఫలితాల్లో కె. వృతిక కృష్ణ 597/600 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. వనస్థలిపురం శాఖకు చెందిన కె. సిరి చందన 591/600 మార్కులతో అగ్రస్థానంలో నిలిచి పాఠశాలకు కీర్తి తెచ్చింది. అదనంగా 580 మార్కులకుపైగా ఆరుగురు విద్యార్థులు, 570 మార్కులకుపైగా 17 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఘన ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు పేల్చి విజయాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యారంగంలో అగ్రగామిగా నిలుస్తున్నాయని, పదవ తరగతి మాత్రమే కాకుండా ఐఐటి, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఆధిపత్యం కొనసాగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఫలితాలు గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ జితేందర్, డీన్ మహేష్, ఏఓ మల్లేష్, ఐపిఎల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, సి బ్యాచ్ జ్యోతి, ఇన్‌చార్జ్ రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆరుగురి ఉసురు తీసిన లారీ డ్రైవర్

**నంద్యాలలో మద్యం తయారీ కంపెనీకి బియ్యం సరుకును తరలిస్తూ ఔటర్ పై లారీని ఆపిన డ్రైవర్**
**ఔటర్ పై నిబంధనలకు విరుద్ధంగా లారీని ఆపడంతో ప్రమాదం**







రాజేంద్రనగర్, మే 1 (నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందడానికి లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కనిపిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలను నిలపరాదు అనే నిబంధన ఉన్నప్పటికీ ఓ మద్యం తయారీ కంపెనీకి బియ్యం లోడును తరలిస్తున్న లారీ డ్రైవర్ ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని పార్కింగ్ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. లారీ డ్రైవర్ శ్రీనివాస్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ విషయం వెల్లడయ్యింది. నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్ నుండి బియ్యం లోడుతో నంద్యాలకు బయలుదేరిన లారీ శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి వద్దకు రాగానే డ్రైవర్ ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని పక్కకు ఆపాడు. చౌటుప్పల్ నుండి బియ్యం సరుకు లోడును నంద్యాలలో ఓ మద్యం తయారీ కంపెనీకి తరలిస్తున్నట్లుగా లారీ డ్రైవర్ శ్రీనివాస్ పోలీసులకు వివరించాడు. అయితే లారీ లో చిన్నపాటి సాంకేతిక సమస్య రావడంతో ఔటర్ పై పక్కన ఆపి చెక్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లుగా లారీ డ్రైవర్ శ్రీనివాస్ పోలీసులకు వివరించాడు. లారీని రోడ్డు పక్కన నిలిపాక ఐదు నిమిషాల వ్యవధిలోనే ఈ ఘోరం జరిగిపోయిందని, డ్రైవర్ అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చి లారీని వెనుక నుండి ఢీకొట్టాడని డ్రైవర్ శ్రీనివాస్ పోలీసులకు తెలిపాడు. అయితే నిబంధనల ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలను ఆపడానికి వీలు లేదు. ఈ నేపథ్యంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి వాహనాన్ని ఆపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని లారీ మృత్యువు రూపంలో బలి తీసుకోవడం అందరినీ కలచివేసింది.

# తెలంగాణ డిసబుల్డ్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌కు ఘన సన్మానం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,1,(నగర నిజం): తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది డిసేబుల్డ్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన శంభుగారి ప్రశాంత్‌ను శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగ్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ వికలాంగుల క్రికెట్ జట్టులో రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని, ప్రశాంత్ మరిన్ని విజయాలు సాధించి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రశాంత్‌ను శాలువాతో కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడి శంకర్, తాళ్ల నాగరాజు, హనుమంత్ రెడ్డి, శంకరప్ప, ఎర్రవాడ బాలకృష్ణ, షేక్ షాదుల్, శ్యామల ప్రవీణ్, మేర వేణు, శివ, ఎండి అల్తాఫ్, నవీన్, గుంటుకు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6న భారత్ డీఎంఎఫ్, రతన్ టాటా ఇన్నోవేషన్ సమ్మిట్



అమరావతి, మే 1 (నగర నిజం) : భారత క్రియేటర్ ఎకానమీకి కొత్త దిశను చూపించే కీలక కార్యక్రమంగా భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతిలో సంయుక్తంగా 'క్రియేటర్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026' పోస్టర్‌ను ఆవిష్కరించాయి. ఈ సమ్మిట్ జూన్ 6న అమరావతిలోని ఆర్‌టీఐహెచ్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇంక్యూబేషన్ జాయింట్ డైరెక్టర్ రాహుల్ రెడ్డి, భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ స్థాపకుడు విశ్వా సిఎం, సహ స్థాపకుడు విపిన్ ఉన్ని పాల్గొన్నారు. మీమ్ క్రియేటర్లు, ట్రావెల్ వ్లాగర్లు, ఫుడ్ ఇన్ఫ్లుయెన్సర్లు, ఎడ్యుకేటర్లు, యూట్యూబర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు వంటి విభిన్న రంగాలకు చెందిన క్రియేటర్లు ఉత్సాహంగా హాజరయ్యారు. మీడియా ప్రతినిధులు కూడా పాల్గొని ఈ రంగంపై పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబించారు. 'క్రియేటర్ జోన్ డిజిటల్ సమ్మిట్' ద్వారా సమగ్ర క్రియేటర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామీణ, ప్రాంతీయ, పట్టణ ప్రాంతాల క్రియేటర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభివృద్ధికి దారి చూపడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. సృజనాత్మకత, కంటెంట్, సాంకేతికత సమన్వయంతో ఆర్థిక విలువ సృష్టించే భారత ఆరెంజ్ ఎకానమీని వేగవంతం చేయడంలో ఈ సమ్మిట్ కీలకంగా మారనుంది. రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌టీఐహెచ్ ఎల్లప్పుడూ ఇన్నోవేషన్ ఆధారిత వేదికలను ప్రోత్సహిస్తుందని, భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్‌తో భాగస్వామ్యం ద్వారా అమరావతిని డిజిటల్ ప్రతిభ కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. విశ్వా సిఎం మాట్లాడుతూ, భారత క్రియేటర్ ఎకానమీ ఇప్పుడు ప్రధాన శక్తిగా ఎదిగిందని, 'క్రియేటర్ జోన్' ద్వారా క్రియేటర్లు కంటెంట్ సృష్టితో పాటు స్థిరమైన బ్రాండ్లు, కెరీర్లు నిర్మించుకునే అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. విపిన్ ఉన్ని మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి డిజిటల్ విస్తరణ వరకు విస్తృత అవకాశాలను అందించే ఈ వేదిక క్రియేటర్ల ఆశయాలను అవకాశాలతో కలిపి అభిరుచిని వృత్తిగా మార్చే దిశగా ముందుకు తీసుకువెళుతుందని తెలిపారు.

# నగర నిజం కథనానికి స్పందన




### "శ్లోక స్కూల్ బ్యానర్ "ను తొలగిన అధికారులు







మహేశ్వరం మే 01, (నగరనిజం) : నగరనిజం దినపత్రిక కథనానికి స్పందన లభించింది మహేశ్వరం మండల కేంద్రంలో ప్రమాదకరంగా వేలాడుతున్న శ్లోక స్కూల్ బ్యానర్‌ను అధికారులు తొలగించారు. అంబేద్కర్ చౌరస్తా సమీపంలో హోర్డింగ్‌కు కట్టిన ఈ బ్యానర్ గాలి వీచే కొద్దీ ఊగిసలాడుతూ వాహనదారులు, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ఈ అంశంపై "నగర నిజం" దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించడంతో అధికారులు వెంటనే స్పందించారు. పరిస్థితిని పరిశీలించిన పంచాయతీ సిబ్బంది బ్యానర్‌ను తొలగించి ప్రమాదాన్ని నివారించారు. బ్యానర్ తొలగింపుతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో భయాందోళనలో ఉన్నామని, ఇప్పుడు సమస్య పరిష్కారమవడంతో ఊరట కలిగిందని వారు తెలిపారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి ప్రమాదకర హోర్డింగ్స్‌పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**కార్మికుల కష్టాలను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**





మెదక్ బ్యూరో: నగర నిజం 01 మే,2026 శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు. కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారుఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్. సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఓటర్ లిస్టులో తప్పులు లేకుండా చూడాలి





**వెంకటాయపల్లిలో ఎస్ఐఆర్ ఎన్నికల మ్యాపింగ్ తనిఖీ చేసిన తాసిల్దార్**

**తాసిల్దార్ మమ్మద్ హర్షద్ ను సన్మానించిన సర్పంచ్ రామాంజనేయులు**

మే 1,నగర నిజం: మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో ఎన్నికల ఎస్ఐఆర్ మ్యాపింగ్ తనిఖీ చేసిన దేవరకద్ర మండల తాసిల్దార్ మమ్మద్ హర్షద్. ఓటర్ లిస్టులో తప్పులు లేకుండా చూడాలని తాసిల్దార్ బిఎల్ఓ లకు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని స్థానిక గ్రామీణ గ్రంథాలయాన్ని పరిశీలించారు. నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా గ్రామంలోకి వచ్చిన సందర్భంగా సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మమ్మద్ హర్షద్,సర్పంచ్ రామాంజనేయులు,ఆర్ఐ శరత్ నాయక్,గ్రంథాలయ నిర్వాహకులు నరేష్ మరియు గ్రామ ప్రజలు ఆశ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**ప్రజలందరిని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చల్లగా చూడాలి**

**ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**

**అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం**

**పోచారం గ్రామంలో కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు**





ఇబ్రహీంపట్నం, మే 1 ( నగరనిజం) : శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల నడుమ జరిగిన కళ్యాణంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మత్రోచ్చరణలు, వాయిద్యాలతో కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ,శాంతులతో, పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో తాము భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. లక్ష్మీ నరసింహస్వామి కృపతో పోచారం – కర్ణంగూడ గ్రామాలకు ఆధ్యాత్మిక వైభవం రావాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతతతోపాటు జీవితానికి సార్థకత లభిస్తుందని అన్నారు. దేవాలయ భూములను రక్షించేందుకు తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో తొర్రూరు గ్రామంలో సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా దేవాలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మహిపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, చెనమోని రమేష్, పోచారం గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, కర్ణంగూడ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి, పోచారం ఉపసర్పంచ్ కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ పులకంటి వెంకటరామిరెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు కాటం కృష్ణ గౌడ్, నల్లబోలు జంగారెడ్డి, పంది సుశీల మహేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, కమిటీ సభ్యులు బోధాసు శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు**



సంగారెడ్డి మే 1 :అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ రహిత కార్మిక రాజ్య స్థాపన జరగాలి

**140 మేడే కార్యక్రమంలో ,ఐ ఎఫ్ టి యు నాయకుడు మల్లేపల్లి ప్రభాకర్**






పటాన్ చేరు, మే 1 (నగర నిజం న్యూస్) 140మేడే సందర్భంగా సంగారెడ్డి,పటాన్ చేరు,నర్సాపూర్,పట్టణంలో జరిగిన మే డే కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ, ఎమ్, ఎల్, రామచంద్రన్ పార్టీ జాతీయ కార్యదర్శి IFTU నాయకుడు మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ , సనాతన ధర్మ స్థాపన పేరుతో శ్రామిక శ్రేణులను కుల,మత, ప్రాంతల పేరున విడగొట్టి ఒక భయానక శ్రామిక వ్యతిరేక పాసిస్తూ మనువాద రాజ్య స్థాపనకు కంకణం కట్టుకుని బీజేపీ,ఆర్ఎస్ఎస్, మనువాద, బ్రాహ్మణీయ శక్తులు పనిచేస్తున్నాయని మండి పడ్డారు, ఇటు వంటి ప్రమాదకర స్థితిలో శ్రామిక వర్గం ఈ మేడే సందర్భంగా సముస్తాగత ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు, మాస్ శ్రామిక సంఘటన,సశీగిభవం ,నూతన కార్మిక చట్టాలు రద్దు అయ్యే వరకు పట్టువదలని ఐక్య పోరాటాలు,కనీస వేతనాలపెంపు,ఉద్యోగ భద్రత,ఉచిత విద్యా,ఆరోగ్య విధానం,కల్పించేవరకు ,క్రియాశీల పోరాటాలు నిర్వహించడం,దేశంలో శ్రామిక, కార్మిక, సంఘాల పై ఈ బాధ్యత ఉంది , నేడు దేశంలో జరుగుతున్న కార్మిక హక్కుల హననం, కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ, పరిశ్రమంలలో కార్మికుల తొలగింపు ,దేశ సహజ వనరులు కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ సర్కార్‌రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరకు ల ధరలు,నిరుద్యోగం, సర్ ఛార్జీ ల పేరుతో అధిక విద్యుత్ బార న్నీ మోపుట,ఉద్యోగ భద్రత, ఉపాధి కోసం, శ్రమకు తగ్గ పలితం కోసం అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో కార్మిక వర్గం అంతా ఐక్యంగాపోరాడాలని 140వ మేడే పిలుపు నిస్తుదన్నారుఈ కార్యక్రమంలో పార్టీ నర్సాపూర్, సంగారెడ్డి,పటాన్ చేరు, బాధ్యులు, సంగన్న సుజాత రవికాంత్ కుమార్,సంపంగి పద్మక్క,రాంరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఉదయలక్ష్మికి ఘన సన్మానం



హైద్రాబాద్ మే.1 (నగరనిజం న్యూస్)మే డే సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో శ్రీమతి ఉదయలక్ష్మి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సేవాదళ్ విభాగం జాతీయ కార్యదర్శి అల్లాజి గారు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా రచయిత్రిగా సామాజికవేత్తగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంతోమంది కార్మికులను ప్రోత్సహిస్తూ వారి కుటుంబాలకు సేవా సహకారం అందిస్తూ నిరంతరం సేవ చేస్తున్న ఉదయలక్ష్మి గారిని మేడే సందర్భంగా సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలుపుతూ ఉదయలక్ష్మి గారి స్ఫూర్తితో సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా శ్రీమతి ఉద్యలక్ష్మి గారు మాట్లాడుతూ మేడే సందర్భంగా తనకు జరిగిన సన్మానాన్ని కార్మికులకు అంకితం చేస్తూ కార్మికులకు వారి కుటుంబాలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలుపుతూ ముందు ముందు కార్మికుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో దివ్యాంగులకు కార్మికులకు మరింత సేవ సేవ చేయనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శారద ఐపిసి నాయకులు మానస సంధ్య తదితరులు పాల్గొన్నారు

# మెదక్ డీసీసీ బ్యాంక్‌లో ఘనంగా మే డే వేడుకలు

**కార్మిక హక్కుల కోసం ఐక్యత అవసరం -- నాయకుల పిలుపు**



మెదక్ బ్యూరో :నగర నిజం : ఇంటర్నేషనల్ వర్కర్స్ డే సందర్భంగా మెదక్ జిల్లా డీసీసీ బ్యాంక్ ప్రాంగణంలో ౹జజదీజూా మెదక్ యూనిట్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ నాయకులను స్మరించుకుంటూ, వారి పోరాటాల ఫలితంగా కార్మికులకు లభించిన సంక్షేమ సౌకర్యాల ప్రాధాన్యాన్ని వివరించారు. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణలో మే డే ప్రాముఖ్యతను నాయకులు వివరించారు. అదేవిధంగా Puchalapalli Sundarayya జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భరత్ రాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజు, జిల్లా కమిటీ సభ్యులు లాలాజీ, రవీందర్, రాం రెడ్డి, విఠల్, సంగమేశ్వర్, సురేష్, లక్ష్మీ నారాయణతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.

# నంది అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

**సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..**

**నాడు డాక్టరేట్.. నేడు నంది అవార్డు..**

**వెల్లువెత్తుతున్న అభినందనలు..**



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) మే 1 :ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ ఆనందో బ్రహ్మ స్వర్ణనంది పురస్కారం అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల మే 3వ తేదీన ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. నంది అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

## చిలుకు స్వామిని శ్రమశక్తి పురస్కారం తో సన్మానించిన మంత్రి గడ్డం వివేక్



హైద్రాబాద్ మే 1(నగర నిజం):మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి పురస్కారాలలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోపరేటివ్ సోసైటీ అధ్యక్షునిగా సేవలు అందజేస్తున్న చిలుకు స్వామి ని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రధానము జరిగింది. ఆలేరు మండలం షారాజిపేట గ్రామ నివాసి అయిన స్వామి ఒకవైపు రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రామంలో ఎయిడ్స్ పట్ల అవగాహన రక్తదానము శ్రమదానము శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ యువకులను సికింద్రాబాద్ రైల్వే కార్మికులను సమాజ సేవ పట్ల చైతన్య పరుస్తున్నారు. వీరిసేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డుకు ఎంపిక చేసింది. చిలుక స్వామికి ఈ గౌరవము లభించడం పట్ల పలువురు రైల్వే ఉద్యోగులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. తన ఆ శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పురస్కారంతో సన్మానించడం పట్ల డాక్టర్ చిలుకు స్వామి ప్రభుత్వానికి రైల్వే ఉద్యోగ సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిడికిలి బిగించి హక్కుల కోసం.

**పోరాడిన కార్మికులకు వందనాలు**

**దేశానికి వెన్నెముక కార్మికులు: ప్రతాప్ రెడ్డి.**

**తూప్రాన్‌లో ఘనంగా మే డే వేడుకలు, జెండా ఆవిష్కరణ**

**కార్మికుల శ్రమతోనే సమాజ అభివృద్ధి సాధ్యం**



మెదక్ బ్యూరో , నగర నిజం: మే డే సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో కార్మిక సంఘాలతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులను శాలువాలతో సన్మానించిన ఆయన మాట్లాడుతూ, "దేశానికి వెన్నెముకలాంటివారు కార్మికులు. దేశ రక్షణ ఎంత ముఖ్యమో, దేశ శుభ్రత కూడా అంతే ముఖ్యమైంది. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలంటే కార్మికుల శ్రమ అవసరం" అని అన్నారు. కార్మికుల హక్కుల సాధనలో భాగంగా 1886 మే 1న అమెరికాలోని షికాగో హే మార్కెట్‌లో జరిగిన పోరాటం ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఎనిమిది గంటల పని విధానం కోసం జరిగిన ఆ ఉద్యమం ప్రపంచ కార్మిక చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. ఆ ఘటనలో ప్రాణాలు అర్పించిన కార్మికులను స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని చెప్పారు. 1923 నుంచి భారతదేశంలో కూడా మే డే వేడుకలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్, చెలిమెల రాములు, బీఆర్ఎస్ నాయకులు రఘుపతి ప్రభాకర్ రెడ్డి, కొక్కొండ కాశిరెడ్డి, పోతురాజు ధనరాజ్, బుక్క విజయకుమార్, సతీష్ చారి, బజారు చక్రవర్తి, నాగేంద్ర తదితరులు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిద్ర మత్తు వల్లే ప్రమాదం డీసీపీ యోగేష్ గౌతమ్

**లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం**





రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి) శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతికి డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడమే కారణంగా భావిస్తున్నట్లు శంషాబాద్ జోన్ ఇన్చార్జి డీసీపీ యోగేష్ గౌతమ్ అభిప్రాయపడ్డారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి ఎగ్జిట్ నెంబర్ 16 వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని వెనక నుండి కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన వీరంతా కరీంనగర్ లోని సిరిసిల్ల ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రమాద స్థలాన్ని సందర్శించిన డీసీపీ యోగేష్ గౌతమ్.... ఘటనా స్థలం వద్ద మీడియాతో మాట్లాడారు. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన మృతులంతా ప్రస్తుతం హైదరాబాద్ లోని సనత్ నగర్ ప్రాంతంలో నివాసముంటున్నట్లు చెప్పారు. అయితే శుక్రవారం ఉదయం వీరంతా వ్యాగనార్ కారులో సనత్ నగర్ నుండి ఔటర్ రింగ్ రోడ్ మీదుగా యాదగిరిగుట్టకు వెళ్లారని డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. దైవదర్శనం పూర్తి చేసుకొని మధ్యాహ్నం తర్వాత వీరంతా హైదరాబాద్ కు తిరిగి ప్రయాణం అయ్యారని వివరించారు. అయితే ఉదయం యాదగిరిగుట్టకు వెళ్లిన వీరు మధ్యాహ్నం తర్వాత తిరుగు ప్రయాణం కావడంతో డ్రైవర్ అలసిపోయి ఉంటాడని భావిస్తున్నట్లు డీసీపీ యోగేష్ గౌతమ్ అభిప్రాయపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని నిలపడం నిబంధనలకు విరుద్ధమే అయినప్పటికీ రోడ్డు చివరి భాగాన ఆగి ఉన్న లారీని కారు పూర్తిగా లెఫ్ట్ సైడ్ ఢీకొట్టడాన్ని బట్టి చూస్తే డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా అనుమానం కలుగుతోందన్నారు. ప్రమాదంలో మొత్తం ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృత్యువాత పడగా.... శ్వేత అనే మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ముగ్గురు చిన్నారులు సహా కే కుటుంబానికి చెందిన ఆరుగురు మృత్యువాత పడడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ యోగేష్ గౌతమ్ ప్రకటించారు.

## మే డే ర్యాలీలో తూప్రాన్ హమాలీ కార్మికుల గళమెత్తింపు

**న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిలుపు తూప్రాన్ హమాలీ సంఘం అధ్యక్షుడు భీమరి శ్రీనివాస్:**



మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్ : తూప్రాన్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే ర్యాలీలో హమాలీ సంఘం కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తూప్రాన్ హమాలీ సంఘం అధ్యక్షుడు భీమరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి పామన బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలేష్, చంద్రం, వెంకటేష్, శ్రీశైలం, జైపాల్, నెల్లూరు అమాలి సంఘం కార్మికులు కూడా ర్యాలీలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు మీడియా ద్వారా డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, భద్రత, సంక్షేమ పథకాలు అందించాలని, వారి హక్కులను కాపాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా గ్రూప్ వన్ అధికారి చెరుకు సాయికుమార్ నియామకం

**జిల్లా కలెక్టర్ ను , అదనపు కలెక్టర్ నగేష్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదరపు కలెక్టర్ నగేష్ ,కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది ,**



మెదక్ బ్యూరో :01 మే 2026నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా చెరుకు సాయికుమార్ 2025 గ్రూప్ వన్ అధికారినీ ప్రభుత్వం నియమించడం జరిగింది. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ మాట్లాడుతూ నరసాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిచే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ గా నియామకమైన సందర్భంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, నర్సాపూర్ మున్సిపాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు నియామకం

**కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి జిల్లా విద్యాధికారి యస్. రాజు**



మెదక్ బ్యూరో :నగర నిజం : శుక్రవారం ఇంచార్జి జిల్లా విద్యాధికారిగా. ఎస్ రాజుబాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ గారిని పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి ,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మీకాంత్ మరియు సమగ్ర శిక్ష అధికారులు నవీన్ రాజులు పాల్గొన్నారు

# సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు

**మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం**

**నర్సాపూర్ పరిధిలో సఖి సెంటర్. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ**

**మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్**



మెదక్ బ్యూరో: నగర నిజం :సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని, .మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందనీ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు నర్సాపూర్ పరిధిలో నిర్వహిస్తున్న సఖి – కేంద్రము. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ నుమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖి చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్పూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

**కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు డిమాండ్**

**వట్టిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ**



నగర నిజం మే 01 సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు ఎర్రోళ్ల మహేష్ హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం ప్రాణత్యాగాలు చేసిన కార్మికుల పోరాట ఫలితమే మేడే అని అన్నారు. అదే స్పూర్తితో ప్రపంచ కార్మిక వర్గం ఎన్నో హక్కులను సాధించుకుందని తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు.ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని, వీటి ద్వారా యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు, కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని, రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజా, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మేడే స్పూర్తితో భవిష్యత్తులో మరింత బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ప్రజలు, కార్మికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేందర్ గౌడ్, సంజీవులు, జనార్ధన్, దాసు, మహేష్, ప్రవీణ్, సాయిలు, బాలమణి, స్వప్, నీరజ, పూలమణి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా 141వ అంతర్జాతీయ మేడే వేడుకలు

**శ్రమను ఆయుధంగా చేసుకొన్న ప్రతి కార్మికుడు ఒక యోధుడే**

**పాశికంటి నర్సింలు, వైస్ ప్రెసిడెంట్, రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే ,1,(నగర నిజం): గజ్వేల్ జిల్లా ఆసుపత్రి నందు శుక్రవారం రోజున అంతర్జాతీయ 141వ మేడే దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్మిక నేతలు, వైద్య సిబ్బంది పాల్గొని కార్మిక వర్గ పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పాషికంటి నర్సింలు కార్మిక జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ "శ్రమిద్దాం, శ్రమను గౌరవిద్దాం, చెమట చుక్కల విలువను కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శ్రమ శక్తికి రాజ్యాధికారంలో తగిన వాటా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ం.వా.ఖ.ం.ఖీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వల్లి అహ్మద్ మాట్లాడుతూ మేడే ఆవిర్భావం గురించి వివరించారు. 1886లో చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద కార్మికులు చేసిన వీరోచిత పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న 8 గంటల పని దినమని గుర్తు చేశారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటలు కుటుంబం కోసం అనే నినాదంతో కార్మికులు ప్రాణత్యాగాలకు వెనుకాడలేదన్నారు. నాటి పోలీసు కాల్పుల్లో అమరులైన వారి స్మృత్యర్థం ప్రపంచవ్యాప్తంగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాసచారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ విమల, స్వర్ణలత, శిరీష, రమాదేవి, మోహన్ బండారి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్ భాను, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ రేష్మ, శశికళ, సువర్ణ, ఉమా, షాహిని, ఈసీజీ టెక్నీషియన్ రాజు హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎం.ఆర్.డి. ఇన్చార్జి సుధాకర్, ఎన్ .రమేష్, ఓటి టెక్నీషియన్ బూరుగుపల్లి వెంకటేష్, రంగారెడ్డి ,రఫీ, ఆరోగ్య మిత్ర సురేందర్, శానిటేషన్ సిబ్బంది సుజాత, రాజమణి, మైస పోచమ్మ, లక్ష్మీ లచ్చుమ్మ, బాలయ్య, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, నరేష్, సెక్యూరిటీ సిబ్బంది మహేందర్, నాగరాజు, మరియు పారామెడికల్, శానిటేషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీలో సంచలనం...

## 100% ఫలితాలతో నేతాజీ హై స్కూల్ చరిత్ర సృష్టి

**మార్కుల సునామీతో చింతల్ విద్యా రంగం షేక్... ప్రతి విద్యార్థి విజయం వైపు దూసుకెళ్లిన అరుదైన ఘట్టం**








కుత్బుల్లాపూర్, మే 1 (నగర నిజం ప్రతినిధి):చింతల్ ప్రాంతంలో విద్యా ప్రమాణాలకు కొత్త అర్థం చెప్పిన నేతాజీ హై స్కూల్ ఈ సంవత్సరం రాజ పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలతో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. శాతం 100% ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థి విశిష్ట మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఈ ఫలితాల ప్రధాన విశేషంగా నిలిచింది.

ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తూ వస్తున్న ఈ పాఠశాల, ఈసారి మాత్రం తన సొంత రికార్డులను తానే బద్దలు కొట్టినట్టుగా ఫలితాలను నమోదు చేసింది. ఒక్క విద్యార్థి కూడా విఫలం కాకపోవడం, అందరూ విజయవంతం కావడం, అదీ గణనీయమైన మార్కులతో పాస్ అవ్వడం విద్యా నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఈ ఫలితాలు కేవలం ఒక పాఠశాల విజయం కాదు... సమగ్ర ప్రణాళిక, నిరంతర శ్రమ, క్రమశిక్షణతో కూడిన బోధన విధానాల సమిష్టి ప్రతిఫలం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**శాస్త్రీయ ప్రణాళిక -- పద్ధతిశీల బోధనతో అద్భుత ఫలితాలు**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే నేతాజీ హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేసింది. ప్రతి సబ్జెక్ట్‌కు ప్రత్యేక టీచర్లు, సమగ్ర టైమ్‌టేబుల్, నిరంతర మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల అభివృద్ధిని దగ్గరగా పరిశీలించారు.రోజువారీ యూనిట్ టెస్టులు, వారాంత మోడల్ పరీక్షలు, నెలవారీ గ్రాండ్ టెస్టులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రగతిని అంచనా వేశారు. ప్రతి పరీక్ష తర్వాత టీచర్లు విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి బలహీనతలను గుర్తించి వాటిపై ఫోకస్ చేయడం జరిగింది.ఇక పరీక్షల ముందు నిర్వహించిన "ఇంటెన్సివ్ రివిజన్ ప్రోగ్రామ్స్", "స్పెషల్ స్టడీ అవర్స్", "నైట్ స్టడీ సెషన్స్" విద్యార్థుల్లో పట్టుదల పెంచి, వారి సిద్ధతను మరింత బలోపేతం చేశాయి.

**వ్యక్తిగత శ్రద్ధ -- ప్రతి విద్యార్థి విజయం వెనుక గట్టి బలం**

ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా గుర్తించి, వారి సామర్థ్యాన్ని వెలికితీయడం నేతాజీ హై స్కూల్ ప్రత్యేకత. బలహీన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వడం, ప్రతిభావంతులైన విద్యార్థులకు అధిక స్థాయి మార్గదర్శనం అందించడం వంటి విధానాలు అమలు చేశారు.మెంటర్–మెంటీ విధానం ద్వారా ప్రతి విద్యార్థికి ఒక గురువు కేటాయించి, వారి విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించారు. విద్యార్థుల్లో ఉన్న సందేహాలను వెంటనే నివృత్తి చేయడం, వారిలో నమ్మకం పెంచడం ద్వారా పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చేశారు.

ఈ విధానం వల్ల విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని, అత్యుత్తమ ఫలితాలు సాధించారు.

**టాపర్ల హవా -- 500కి పైగా మార్కులతో ప్రతిభావంతుల మెరుపులు**

ఈ సంవత్సరం ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు మార్కుల పరంగా అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా టాప్ స్కోర్లు సాధించిన విద్యార్థులు ప్రాంతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

గంధారి చరణ్య -- 575 మార్కులు
చమల దివ్య -- 574 మార్కులు
లంక సాయి సంజనా -- 571 మార్కులు
జక్కనపల్లి నిక్షిత -- 567 మార్కులు
గుట్టి హరిప్రియా -- 566 మార్కులు

ఈ విద్యార్థులు తమ ప్రతిభతో పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. వారి కృషి, గురువుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం---ఖశ్రీశ్రీ కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయి.

**యాజమాన్యం స్పందన -- సమిష్టి కృషికే విజయ కిరీటం**

ఈ అద్భుత విజయంపై పాఠశాల చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రసాద్, అకడమిక్ ఇన్‌చార్జ్ మాధవి లత ఆనందం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ---"విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం---ఖశ్రీశ్రీ కలిసి ఈ అద్భుత ఫలితానికి కారణం. నాణ్యమైన విద్యతో పాటు విలువల ఆధారిత బోధన మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.

ఇకపై డిజిటల్ లెర్నింగ్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, టెక్నాలజీ ఆధారిత బోధన పద్ధతులను మరింత విస్తృతంగా అమలు చేస్తామని వెల్లడించారు.


**భవిష్యత్ దిశ -- మరిన్ని విజయాల వైపు పయనం**

ఈ విజయం ఒక మైలురాయి మాత్రమేనని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యమని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది.నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ---ఈ మూడు సూత్రాలను ఆధారంగా చేసుకుని నేతాజీ హై స్కూల్ మరిన్ని విజయాలను సాధించేందుకు సిద్ధంగా ఉంది.

**"ఫలితాలు కాదు... ఫెనామెనాన్ -- ఇదే నేతాజీ స్టాండర్డ్!"**

ఈ SSC ఫలితాలు కేవలం ఒక రిజల్ట్ కాదు... ఒక ఉద్యమంలా మారాయి.చింతల్ ప్రాంతంలో విద్యా రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్లిన ఈ విజయం, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలకు మార్గం సుగమం చేస్తోంది. నేతాజీ హై స్కూల్ -- చదువు చెప్పే స్థలం కాదు... విజయాన్ని సృష్టించే శక్తి!

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే, 1,(నగర నిజం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ( మే) డే పురస్కరించుకొని శుక్రవారం గజ్వేల్ లో లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో పలువురు కార్మికులకు సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య, లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో నిరంతరం శ్రమిస్తున్న వివిధ రంగాలకు చెందిన పలువురు కార్మికులను సన్మానించడం జరిగిందని, ప్రపంచ పురోగతికి వెన్నుముక కార్మికులే అని వారి కష్టానికి గుర్తింపుగా క్లబ్ తరఫున చిన్న గౌరవాన్ని అందజేయడం జరిగిందని, కార్మికుల సంక్షేమానికి సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు రవీందర్, దుబకుంట లక్ష్మణ్, ఉప్పల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మల్లాపూర్‌లో గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం



మల్లాపూర్ మే 1 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో ని మేజర్ గ్రామపంచాయతీ కార్మికులను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కార్మికుల దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలా జలపతి రెడ్డి మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలను కొనియాడారు. వారందరికీ స్వీట్లు తినిపిస్తూ కార్మిక దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్ గౌడ్ , ఉప్పులూటి సురేష్, సిరిపురం రవీందర్, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు





కుకునూరు పల్లి మండలం, మే, 1 ,(నగరనిజం): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణం వేడుకల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజ్ విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు , మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి , బీజేపీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# డాక్టర్ నాగేశ్వరరావు చైర్మన్ ఆధ్వర్యంలో 'నో టొబాకో మంత్' ఘన ప్రారంభం

**ఆరోగ్య అవగాహనకు సమాజం ముందుకు**










కుత్బుల్లాపూర్, మే 1 (నగర నిజం ప్రతినిధి):సమాజంలో పెరుగుతున్న పొగాకు వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా డాక్టర్ ఓ.ఎన్. రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "నో టొబాకో మంత్" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు ప్రారంభించి, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పొగాకు దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండేలా వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేముగంటి డైరెక్టర్ వనజీవి రామయ్య (ఫిలిం గద్దర్ అవార్డు గ్రహీత 2025) హాజరై మాట్లాడుతూ, సరదాగా ప్రారంభమయ్యే పొగాకు అలవాటు క్రమంగా ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తుందని హెచ్చరించారు. గౌరవ అతిథులుగా డాక్టర్ సుజనా ప్రియా (సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, ఏఐజి హాస్పిటల్ గచ్చిబౌలి), ప్రముఖ జ్యోతిష్యుడు దైవజ్ఞ శర్మ, నటి నాగమణి, సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, కుసుమ భోగరాజు (ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్) పాల్గొని కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అతిథులు, పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు వస్తాయని తెలిపారు. పాసివ్ స్మోకింగ్ వల్ల కూడా పొగ తాగని వారు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు సమాజంలోని ప్రతి ఒక్కరు పొగాకు వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ "నో టొబాకో మంత్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు సన్మానం



మల్లాపూర్ మే 01 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్స్ లో 540 మార్కులు నుండి 570 మార్కులు సాధించిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్స్ లో 100% ఉత్తీర్ణత లభించినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాల జలపతి రెడ్డి, సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ లోగో ఆవిష్కరణ, ఘనంగా వెబ్‌సైట్ ప్రారంభం

**మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ మంత్రి బాబు మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు**





ఎల్బీనగర్, మే 1(నగర నిజం):'యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్' ఆధ్వర్యంలో లోగో ఆవిష్కరణతో పాటు అధికారిక వెబ్‌సైట్ ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, గౌరవ అతిథులు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సంస్థ "మేనేజింగ్ డైరెక్టర్ ఉ చైర్మన్ రవి వర్మ జునపూడి" మాట్లాడుతూ, ప్రతిభను ప్రోత్సహించడం మరియు ప్రపంచ స్థాయి రికార్డులను నమోదు చేయడం సంస్థ లక్ష్యమని తెలిపారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన "మాజీ స్పీకర్ మధుసూదనా చారి," "మాజీ మంత్రి బాబు మోహన్" మాట్లాడుతూ, ఇటువంటి సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతిభావంతులకు గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సౌత్ ఈస్ట్ ఆసియా ఇన్‌చార్జ్ సింప్సన్ ఎ వరిగంజి, చీఫ్ పేట్రన్స్ దొడ్ల కుమారస్వామి, కె రామ్ గోపాల్, కె మోహన్, చీఫ్ కో–ఆర్డినేటర్ ఐ నాగేశ్ (ఏపీ ఉ తెలంగాణ), ప్యానెల్ బోర్డ్ సభ్యులు ఏవీఎన్ రణధీర్, దారా అడమ్స్, చీఫ్ అడ్వైజర్స్ సిరి, కావేరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులకు గుర్తింపు ఇవ్వాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు... ఫలితాలకు భయపడొద్దు -- బాలానగర్ సీఐ నర్సింహారాజు ప్రేరణాత్మక సందేశం



కుత్బుల్లాపూర్, మే 1 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ వ్యాప్తంగా విడుదలైన పదో తరగతి ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న ఆందోళనను తగ్గించేందుకు బాలానగర్ సీఐ నర్సింహారాజు వినూత్నంగా ముందుకొచ్చారు. బాలానగర్ ప్రాంతంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, ఫలితాల్లో విఫలమైన విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పరీక్ష అనేది కేవలం ఒక దశ మాత్రమే. ఫలితాలు మీ సామర్థ్యాన్ని ఒక క్షణానికి మాత్రమే అంచనా వేస్తాయి. అవి మీ భవిష్యత్తును నిర్ణయించవు" అని స్పష్టం చేశారు. ఫలితాలపై భయపడకుండా, తిరిగి ప్రయత్నించే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే క్రమంలో, "కెరటం నాకు ఆదర్శం... అది పడిపోవడం కాదు, పడినా మళ్లీ లేవడం గొప్పది" అనే ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. ఓటమిని ఓ పాఠంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు కూడా సీఐ కీలక సూచనలు చేశారు. "పిల్లల మార్కులను మీ పరువు ప్రతిష్టలతో ముడిపెట్టకండి. ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి పెంచవద్దు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాలి" అని అన్నారు. ఈ దశలో పిల్లలకు ప్రోత్సాహం, మానసిక బలం అత్యంత అవసరమని వివరించారు. చదువులో వెనుకబడిన వారు కూడా జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించిన అనేక ఉదాహరణలను ప్రస్తావిస్తూ, "ఓటమి జీవితం ముగింపు కాదు... అది మరో విజయానికి తొలి అడుగు" అని స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని, సీఐ ఇచ్చిన సందేశాన్ని అభినందించారు. విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపే ఈ ?

# ఆది లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు



హైద్రాబాద్ మే 01 ;ఆది లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆది లీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ , శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు వీరబొమ్మ రమేష్ ను ఘనంగా సత్కరించారు గౌరవ అతిథులుగా కేబి శ్రీధర్ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, అభిజిత్ రెడ్డి సామాజిక వేత్త హాజరైనారు ఈ సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ రమేష్ గారు ఎంతోమంది కార్మికులకు ఎల్ఐసి పాలసీలను చేయించి అదే విధంగా వారి కుటుంబాలకు ఎన్నో విధాల సహాయ సహకారాలు అందించిన వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా వీర బొమ్మ రమేష్ ప్రజలకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని రంగాల్లో ఉన్న కార్మికులకు మంచి జరగాలని వారి కుటుంబాలు ఉన్నత విద్య వైద్యం పొందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని మేడే సందర్భంగా తణుకు జరిగిన సన్మానాన్ని కార్మికులకే అంకితం చేస్తూ కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# జగద్గిరిగుట్ట కాకతీయ హైస్కూల్లో

## పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం






కూకట్పల్లి, మే 01,(నగర నిజం ప్రతినిధి) : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు సాధించి తన ప్రతిభను చాటిన విద్యార్థిని దొగిపర్తి దేదీప్య. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన డోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు డోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ, నిరంతరం అధ్యాపకుల కటోర శ్రమ విద్యార్థుల కృషి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘన విజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి, తిరుపతి రావు,ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత ఎం.దుర్గా భవాని, మేరీ,విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులు పాటు కొనసాగనున్న కొత్లాపూర్ శ్రీ రేణుక యెల్లమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు

**మే 15న ప్రధాన ఘట్టమైన రథోత్సవం**

**దేవాలయ చైర్మన్ పట్లోళ్ల ప్రవీణ్ రెడ్డి..**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 1 :వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు తేదీ 1.5.2026 నుంచి 31.5. 2026 వరకు నెల రోజులపాటు నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ పట్లోళ్ల ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం శుక్రవారం మే 15వ తేదిన సాయంత్రం 4.35 గంటలకి నిర్వహించడం జరుగుతుందని వివరించారు. జాతర మహోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ నింబావళి తదితరులు హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు. ఈ జాతర మహోత్సవాలకు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాలకి చెందిన భక్తులు అధికంగా వస్తారని చెప్పారు. అలాగే ప్రతి నెల పూర్ణిమ, అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు,ఆలయ మాజీ చైర్మన్ నవీన్ చందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కాపు సుజాత, చెవిటి నర్సిములు, పుట్యా నాయక్, జిన్గుర్తి రాజుగౌడ్, చాకాలి రాజు, రాయిపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ సాయిలు, మైనార్టీ నాయకులు శంషోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకుడు సీతారాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన

**ఎమ్మెల్యే తూడి మెఘ రెడ్డి**



వనపర్తి జిల్లా; నగర నిజం మే 1 పెద్దమందడి మండలం మణిగిల్ల కాంగ్రెస్ సేవాదల్ సీనియర్ నాయకుడు సీతారాములు గౌడ్ ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందారు, ఇట్టి విషయాన్ని మణిగిల్ల కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మనిగిల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గంలో పలు వివాహ వేడుకలలో వధువువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మెఘ రెడ్డి





వనపర్తి జిల్లా: నగర నిజం మే 1 వనపర్తి నియోజకవర్గం లో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి1.పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామానికి చెందిన శేషన్న కుమారుడి వివాహానికి హాజరు. 2.జగత్ పల్లి గ్రామానికి చెందిన చెవ్వ బాలస్వామి ఉమ్మడి వాహానికి హాజరు. 3. ఆర్ జి గార్డెన్లో అచ్యుతాపురం గ్రామానికి చెందిన వనపర్తి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య కుమార్తె వివాహానికి హాజరు. 4. లక్ష్మి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన రాములు కుమారుడి వివాహానికి హాజరు 5.హిందూ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శ్రీకాంత్ వివాహానికి హాజరు. 6.సల్కలాపూర్ గ్రామానికి చెందిన బత్తుల కృష్ణయ్య కుమారుడి వివాహానికి హాజరు. 7.పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన ఎర్రవట్టి నరసింహనాయుడు కూతురు వివాహ రిసెప్షన్ కు హాజరు. ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ పార్టీ నాయకులు , కార్యకర్తలు, మేఘన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే తూడి మెఘ



వనపర్తి జిల్లా: నగర నిజం మే 1 వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండల కేంద్రంలో శు క్రవారం నాడు మణిగిల్ల గ్రామాకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇందిరమ్మ పట్టాలను అందజేశారు, ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజాపాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో నేరుగా ఇంటికే పథకాలు చేరుతాయని అని అన్నారు ఎమ్మెల్యే తో పాటు , మణిగిల్ల శివ పాల్గొన్నవారు పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేఘన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో టీజేఎస్ నాలుగవ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**మే 12న జలవిహార్‌లో జరగనున్న ప్లీనరీకి భారీగా హాజరుకావాలని మహిళా విభాగం పిలుపు**



ఎల్బీనగర్, మే 1 (నగర నిజం):టీజేఎస్ పార్టీ అధినేత, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో మే 12న జలవిహార్‌లో నిర్వహించనున్న టీజేఎస్ పార్టీ నాలుగవ ప్లీనరీ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను నాగోల్ ప్రాంతంలోని ఆనంద నగర్, మల్లికార్జున నగర్‌లలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని టీజేఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక పార్కుల్లో నిర్వహించారు. మహిళా విభాగం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలాగౌడ్, ఈనెపల్లి ఉపేంద్ర, కమ్మరి గౌరీ, దంబాల సంధ్య, కమ్మరి వెంకటమ్మ, పద్మ అప్పు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మే 12న జలవిహార్‌లో జరిగే ప్లీనరీ సమావేశానికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**చైతన్యపురిలో బీఆర్ఎస్ నేత శివ ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



ఎల్బీనగర్, మే 1 (నగర నిజం) చైతన్యపురి డివిజన్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. జీహెచ్ఎంసీ కార్మికులకు శాలువాలు కప్పి, స్వీట్ బాక్సులు మరియు నీటి సీసాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమని తెలిపారు. వారి కష్టానికి గౌరవం ఇవ్వడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, గౌరీ, శ్రీహరి, శ్రీనివాస్, కనకరాజు, సాయినాథ్ రాజ్, రమేష్, గణేష్, నాగరాజు, గానీ, పవన్, మహేష్, అసిఫ్, టోనీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామంలోని ఘనంగా కార్మికులకు సన్మానం

**గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 1 వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలోని శుక్రవారం నాడు సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యమని, వారి సేవలు వెలకట్టలేనివని గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ ఎండనక వాననక కష్టపడే కార్మికుల వల్లే సమాజం ఆరోగ్యంగా కొనసాగుతుందని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామునే విధులకు హాజరై గ్రామాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్క మద్దిలేటి, తిరుమలయ్య, శివనందం, నరసింహ రెడ్డి, ఈశ్వర్, అంజినేయులు, శ్రీను, వెంకటయ్య, ఎం.నరసింహ, ఎస్.రాజు, బాలకృష్ణ, ఉషన్, వీరయ్య, గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సిటీ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు కి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల :ఏ సి పి, బి, కిషన్



**రంగారెడ్డి జిల్లా: నగర నిజం మే 1 సంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం 3వ బెటాలియాన్ లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ జి. సుధీర్ బాబు శుక్రవారం నాడు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం కార్యక్రమం లో పాల్గొని సందర్భంగా పుష్పగుచ్ఛాం అందచేసిన శుభాకాంక్షలు తెలుపడం తెలిపిన చేవెళ్ల ఏసీపి బి. కిషన్ , వారితోపాటు తోటి పోలీసు సిబ్బంది ఉన్నారు**

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**ఇల్లు దగ్ధమైన పేద కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని విన్నవించినబడిగిరి అను రాజ్ కుమార్..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 1::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఫ్రిజ్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నెల రోజుల క్రితం ఇల్లు కాలి పోయింది. దింతో ఇంట్లో ఉన్నటువంటి పలు రకాల వస్తువులు కాలి బూడిద అయ్యాయని మల్కాపూర్ గ్రామానికి చెందిన బడిగిరి అను రాజ్ కుమార్ తెలిపారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోట్ బాష్పల్లి కి చెందిన 9వ వార్డ్ సభ్యులు నాగేష్, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తహసీల్దార్ తా రసింగ్ స్పందించి.. ఇల్లు దగ్ధమైన పేద కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బడిగిరి అను రాజ్ కుమార్ విన్నవించారు.

# హిందూ సమ్మేళన బైక్ ర్యాలీలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి

**అనుమగల్ పాత శివాలయంలో మే 3న సమ్మేళనం -- భారీగా హాజరుకావాలని పిలుపు**



ఎల్బీనగర్, మే 1 (నగర నిజం): హయత్‌నగర్ అనుమగల్‌లోని పాత శివాలయం వద్ద మే 3న నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముందుగా శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యత, సనాతన సంస్కృతి పరిరక్షణ లక్ష్యాలతో నిర్వహించిన ఈ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. పెద్ద సంఖ్యలో యువత, హిందూ బంధువులు పాల్గొని "జై శ్రీరామ్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ సమాజ ఐక్యత దేశ బలానికి ప్రతీక అని, మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొన్నారు. మే 3న జరగనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి ప్రతి హిందూ సోదరుడు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసిన భరోసా కోఆర్డినేటర్ శిరీష

**ప్రతి చిన్నారి సురక్షితం కావాలి సమాజం అప్రమత్తంగా ఉండాలి**

**బాలికల భద్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తత పెంచాలి**

**భరోసా కోఆర్డినేటర్ టీం కి సూచించారు**


**జిల్లా అదనపు ఎస్పీ**



వనపర్తి జిల్లా: నగర నిజం,మే -01వనపర్తి జిల్లా భరోసా కోఆర్డినేటర్ శిరీష మరియు వారి సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనా, ఐపీఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో బాలలపై జరుగుతున్న పోక్సో నేరాల కేసుల వివరాలు భరోస సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలలు, చిన్నపిల్లలు మరియు మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓకె ఫోక్సో కేసుల బాధిత పాలలకు మహిళలకు భరోసా అంటే ధైర్యం నమ్మకం కలిగే విధంగా నిర్వహించి వారికి నమ్మకం కలిగే విధంగా అవగాహన కల్పించి ఫోక్సో కేసులు నివారించేందుకు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని భరోసా కోఆర్డినేటర్ మరియు సిబ్బందికి అదనపు ఎస్పీ సూచించారు.

# పైడిమడుగులో ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం




కోరుట్ల, మే 01 (నగర నిజం) : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ హాస్పిటల్స్ కరీంనగర్ ఆధ్వర్యంలో "ప్రతిమ ఆరోగ్య రథం" పేరిట ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ వెల్లడించింది. ఈ శిబిరం మే 4, 2026 సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో జరుగనుంది.గ్రామ ప్రజలు తో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ బడుగు భూమేశ్వర్ కోరారు. శిబిరంలో రక్తపోటు, చక్కెర వ్యాధి, థైరాయిడ్ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, కీళ్ల నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలు, బాలల వైద్యం, కంటి సమస్యలు, ఎముకల వ్యాధులు వంటి అనేక రకాల వైద్య సేవలు ఉచితంగా అందించనున్నారు.అలాగే ఈసీజీ, రెండు డి ఎకో, ఎక్స్ రే, మమోగ్రఫీ, ఆర్బీఎస్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను కరీంనగర్ నగునూర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించి ఉచిత చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆర్బీఓఎల్‌కు ఉత్తమ యాజమాన్య అవార్డు

**కార్మిక సంక్షేమంలో మరో మైలురాయి**

**ఆర్బిఓఎల్ ఎం డి బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి కి ఘన సన్మానం**






నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 1:మే డే సందర్భంగా రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి కి ఘన సన్మానంకార్మికులే సంస్థ కు బలం అని ఎండి స్పష్టం...కార్మికుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ ఆర్బిఓఎల్ ఆదర్శంగా నిలుస్తున్న సంస్థకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే డే (కార్మికుల దినోత్సవం) సందర్భంగా ఉత్తమ యాజమాన్యాలకు అందించే ప్రతిష్టాత్మక అవార్డును ఈసారిఆర్బీఓఎల్ సంస్థ సొంతం చేసుకుంది...శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన మేడే పురస్కారాల కార్యక్రమంలో ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళ రెడ్డి ఈ అవార్డును జిల్లా కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ,కార్మికుల సంక్షేమాన్ని ముఖ్యంగా పరిగణిస్తూ వారి కనీస మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆర్బీఓఎల్ యాజమాన్యం అభినందనీయం అన్నారు. కార్మికుల అభివృద్ధే సంస్థ అభివృద్ధికి పునాది అనే దృక్పథంతో పని చేస్తుండటం వల్లే ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.అనంతరం ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళ రెడ్డి మాట్లాడుతూ..."ఒక సంస్థ విజయవంతంగా నడవాలంటే కార్మికులే ప్రధాన బలం.వారి సంక్షేమం చూసుకోవడం యాజమాన్యంగా మా బాధ్యత" అని అన్నారు.ఈ అవార్డును సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అంకితం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసి,వారిని సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఓఎల్ సిబ్బంది,కలెక్టరేట్ అధికారులు,కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**వైభవంగా ప్రారంభంకానున్న వైదిక కార్యక్రమాలు -- భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం.**

**స్వాతి నక్షత్రంలో విగ్రహ ప్రతిష్ఠ -- ప్రత్యేక ఆకర్షణగా ప్రాణ ప్రతిష్ఠ**

**కాసుల రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు**

**అన్నప్రసాద వితరణతో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**



మెదక్ బ్యూరో,నగర నిజం :తూప్రాన్, ఏప్రిల్ 30 (ప్రతినిధి):మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని కింది వాడ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహోత్సవం శుక్రవారం (01-05-2026) ఉదయం 7 గంటలకు ప్రారంభమై పలు వైదిక కార్యక్రమాలతో భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తనుంది.ఈ సందర్భంగా వేద స్వస్తి, గోపూజ, ఆవాహిత స్థాపిత పూజ, గర్త సంస్కారము, షోడశ తత్త్వన్యాస హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల 56 నిమిషాలకు స్వాతి నక్షత్రం, మిథున లగ్నంలో యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలన వంటి ముఖ్య కార్యక్రమాలు జరుగనున్నాయి.అనంతరం ధృగ్బలి, దేవతా దర్శనం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి మరియు పెద్దిరాజుల మహాకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మహోత్సవం అనంతరం కలశోదక మార్జనం, మహాదాశీర్వచనం, ఋత్విక సన్మానం కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు.ఈ వైదిక కార్యక్రమాలను ప్రముఖ పండితుడు శ్రీ కాసుల రాధాకృష్ణ శర్మ (సిద్ధాంతి) ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవం తూప్రాన్ పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచుతూ, భక్తులకు విశేష పుణ్యఫలాన్ని అందించనుంది.ఈ సందర్భంగా ముదిరాజు సంఘం నాయకులు మాట్లాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు. మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి వస్తు, ద్రవ్య, దాన, శారీరక సహకారం అందించాలని కోరారు.

# రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా టి. మనోహర్ గౌడ్



**రాయికల్ మే 01 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా టి. మనోహర్ గౌడ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కమిషనర్ నాగరాజు చొప్పదండికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన మనోహర్ గౌడ్ కు మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. రాయికల్ పట్టణ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.**


# విశాంక్ రామ్ తొలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గ్యారల శ్రీనివాస్ గౌడ్



ఎల్బీనగర్, మే 1 (నగర నిజం):ఎంఎంసీ ఎల్బీనగర్ పరిధిలోని నాగోల్ సర్కిల్ తారమతిపేట్ గ్రామంలో బోడిశే శివరామ్ -- మైత్రి దంపతుల కుమారుడు విశాంక్ రామ్ తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జీఎస్ సేవ సమితి చైర్మన్, మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారికి మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వి.హనుమంత రావును సత్కరించిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

**బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా నియామకం**



ఎల్బీనగర్, మే 1 (నగర నిజం):మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ వి. హనుమంత రావు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సందర్భంగా ఎల్‌బీ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. వి. హనుమంత రావు ఈ బాధ్యతల్లో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడిగా శిగ శంకర్ గౌడ్ నియామకం



**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

ఎల్బీనగర్, మే 1 (నగర నిజం):హైదరాబాద్ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడిగా "హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు శిగ శంకర్ గౌడ్" నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో ఆయన రెండేళ్ల పాటు సభ్యుడిగా కొనసాగనున్నారు. గతంలో కూడా పలుమార్లు అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించిన శిగ శంకర్ గౌడ్‌కు జర్నలిజం రంగంలో విశేష అనుభవం ఉంది. గత 15 ఏళ్లుగా జర్నలిస్టు సంఘంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనకు జర్నలిస్టులతో విస్తృత పరిచయాలు, వారి సమస్యలపై లోతైన అవగాహన ఉంది. తన నియామకానికి సహకరించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కె. విరాహత్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శిగ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లాలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంగా పని చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# మే 2 నియోజకవర్గ స్థాయి సభలను విజయవంతం చేయాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు**



రంగారెడ్డి, మే 1 (నగర నిజం): మే 2న నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సభలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సభలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాలలు, మండల కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు లేదా అనువైన వేదికల్లో ఉదయం 10 గంటలకు సభలను ప్రారంభించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం అందించాలని చెప్పారు. సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చలు నిర్వహించాలని, సభల్లో ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రదర్శన కోసం స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని, సభ ప్రాంగణంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలుతో చిన్నారి గణేష్‌కు కొత్త జీవితం



కాటేదాన్, మే 1 (నగర నిజం) : మే డే సందర్భంగా శ్రీ భవాని దివ్యాంగుల సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాటేదాన్ రాజేందర్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబం చిన్నారి గణేష్‌కు ఉచితంగా కృత్రిమ కాలు అందించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గణేష్ తన కాలు కోల్పోయి ఇంటికే పరిమితమైపోయాడు.ఈ విషయం పరమేష్ ద్వారా ఫౌండేషన్‌కు తెలియడంతో వెంటనే స్పందించిన సభ్యులు గణేష్ ఇంటికి వెళ్లి కొలతలు తీసుకుని కృత్రిమ కాలును తయారు చేసి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ కంది కంటి వెంకన్న ఆధ్వర్యంలో ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు.కృత్రిమ కాలు అందుకున్న తర్వాత గణేష్ ఇప్పుడు ఇంటి వద్ద సాఫీగా నడుస్తూ, ఇతర పిల్లలతో కలిసి ఆనందంగా ఆడుకుంటున్నాడు. ముందు కాలును కోల్పోయిన తర్వాత ఇంట్లోనే ఉండిపోయిన గణేష్ జీవితం ఇప్పుడు మారిపోవడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శేషాపహాడ్‌లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం



శేషాపహాడ్, మే 1 (నగర నిజం) : ఉత్తర లల్లగూడలోని శేషాపహాడ్ ప్రాంతంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీకి చెందిన దీపిక తో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో పలకూర శ్రీనివాస్, గీతా దయాకర్, గోనే శ్రీనివాస్, జావీద్, అమర్ బన్సోడ్, పొన్నాల రాజు పాల్గొన్నారు. కాలనీ సభ్యులు నిసార్, నబీ, టిప్పు, యాదగిరి బండ, పరమ్ జ్యోతి సహకరించారు.ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వివరాలను నమోదు చేయడం జరిగింది. కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# శేషాపహాడ్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం



సికింద్రాబాద్, మే 1 (నగర నిజం) : సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని నార్త్ లల్లాగూడ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఆదం సంతోష్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు.నార్త్ లల్లాగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అబ్దుల్ నజీర్ (నిస్సార్ కేబుల్), ఆమర్, సంతోష్ యాదవ్, పరంజ్యోతి (బాబన్న), సయ్యద్ సుల్తాన్ (టిప్పు), అబ్దుల్ నబీ, పి కుమార్ పాల్గొన్నారు. షా షాయబ్ ఫాడీ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుంటూ ప్రజల వద్దకు ప్రభుత్వం కార్యక్రమాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారిణి దీపికతో కలిసి స్థానిక కాలనీ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలియజేశారు. శేషాపహాడ్, ప్రాంత నివాసితులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి Revanth Reddyకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సేవలు ప్రజల వద్దకు చేరుతున్నాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

